www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 06, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



## దళిత జర్నలిస్ట్ ఫోరం చైతన్య సభ కరపత్రిక ఆవిష్కరించిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

2లో..

# బాధ్యతాయుతంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

## 13 మంది కొత్త పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకార మహోత్సవం..

### ఛైర్మన్‌గా దేశవత్ రాములు నాయక్

- నూతన కమిటీ అంజన్న స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు
- నల్లమల్ల దేవాలయాలను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ సెప్టెంబర్5:

మద్దిమడుగు అంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నుకున్న 13 మంది పాలక మండలి సభ్యులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గం పదర మండల పరిధిలోని మద్దిమడుగు అంజనేయ స్వామి ఆలయంలో నూతనంగా పాలక మండలి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నూతన పాలకమండలి మిగతా 2లో..



# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సీత వైద్యం కిషోర్



ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)- సెప్టెంబర్ 5:

సంగారెడ్డి జిల్లాలో కోత్లాపూర్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భముగా బీసీ వెల్ఫేర్ (MJPTBCWRS) మాత్మ జ్యోతిబా పూలే బాల బాలికల స్కూల్ నందు టీచర్స్ డే సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త పటాన్చెరువు పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సీతా వైద్యం కిషోర్ కు గత సంవత్సరం ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించడం జరిగినది ఇట్టి కార్య క్రమంలో ప్రిన్సిపాల్ వై ప్రిన్సిపాల్ తోటి టీచర్స్ అందరూ టీచర్స్ డే సెలబ్రేషన్‌లో ముఖ్య అతిథిగా వచ్చి నటువంటి కిషోర్ అభినందనలు తెలుపుతూ మీరు మాట్లాడవలసిందిగా అని కోరారు. వేదిక అలంకరించిన టీచర్స్ జ్యోతి ప్రజ్వల వెలిగించి మిగతా 2లో..

# మావోయిస్టులకు ఎదురు దెబ్బ

- ఉదయం గంటలకు మొదలైన కాల్పులు
- ఇద్దరు గ్రేహౌండ్స్ పోలీసులకి గాయాలు
- కరకగూడెం అడవుల్లో తుపాకుల మోత
- లచ్చన్న దళం సమాచారం..
- ఒరిస్సా జామాయిల్ కూలీల పేరుతో మావోల కార్యకలాపాలు?
- ఉలిక్కిపడ్డ ఏజెన్సీ



2లో..

# బాధ్యతయుతంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి





(మొదటిపేజీ తరువాయి..)

చైర్మన్ దేశవత్ రాములు నాయక్, పాలకమండలి సభ్యులకు ఆలయ చైర్మన్ రంగాచారి, నాగర్ కర్నూల్ జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటేశ్వరమ్మలు ఘన స్వాగతం పలికిన అనంతరం స్వామి వారి సన్నిధిలో అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తధానంతరం ఆలయ ప్రాంగణంలో మద్దిమడుగు అంజనేయ స్వామి సన్నిధిలో నూతన పాలక మండలి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మద్దిమడుగు ఆలయ అభివృద్ధి కోసం నూతన కమిటీ చైర్మన్ దేశవత్ రాములు నాయక్ సమక్షంలో ప్రతి ఒక్కరు కృషి చేసే విధంగా ముం దుకు వెళ్లాలని సూచించడం జరిగింది. నల్లమల ప్రాంతంలో 16పురాతనమైన ఆలయాలు ఉన్నాయ న్నారు. అట్టి ఆలయాలను అభివృద్ధి పరిచేందుకు మన ప్రభుత్వం కృసి చేసేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ఈ నల్లమల ప్రాంతం ఒక టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతమ్మన్నరు. అదే విధంగా మద్దిమాడుగు ఆలయంలో మిని బస్లా ద్వారా పర్యాటకులను ఇక్కడ ఉన్న ప్రకృతి సిద్దంగా ఉన్న ప్రదేశాలను చూయిస్తే అలయంకు మంచి ఆదాయం వస్తుందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతం మరిత అభివృద్ధి కావాలంటే ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో ఉన్న కృష్ణనది పై వంతెన నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నారు. కృష్ణానదిపై హై లెవెల్ వంతెన నిర్మాణం అయితే మొట్ట మొదటిగా మద్దిమదుగు అంజన్న ఆలయం అభివృద్ధి ఔతుందన్నరు. నూతన కమిటీ దాతల సహకారంతో ఆలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసే విధంగా ముందుకు నడవాలని ఈ సందర్భంగా తెలిపారు. మద్దిమడుగు అంజనేయ స్వామి విస్తీర్ణం 12 న్నర ఎకరాలు ఆలయం కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కమిటీలో అన్ని సామా జిక వర్గాలకు సంబంధించిన వారిని తీసుకున్నామని తెలిపారు.

### మద్దిమాడుగు గ్రామం మద్ది పట్నంగా మరభోతుంది..

మద్దిమడుగు గ్రామం పేరు పూర్తిగా మద్దిమడుగు నామకారంగా మరభోతుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మద్దిమాడుగుతో పాటు ఈగలపెంట పేరు అమరగిరిగా దోమలపెంట పేరును బ్రహ్మగిరిగా మారనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆంధ్ర సీఎం చంద్రబాబు నాయుడుతో శ్వేత పత్రాన్ని ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న పురాతనమైన ఆలయాలతో పాటు అభివృద్ధి చెందే విధంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో అభివృద్ధికి సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన శ్వేత పత్రాన్ని ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. కృష్ణా నదిపై వంతెన ఏర్పాటు చేస్తే మద్దిమడుగు ఆలయం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. అంజన్న స్వామి సన్నిధిలో వెయ్యి మంది భక్తులు ఒకే చోట పడుకునే విధంగా హాలు ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిలో ఉన్న మన్ననూరు గ్రామంలో 100 ఫీట్ల మేర అంజనేయ స్వామి విగ్రహాన్ని పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతాన్ని పర్యాటకపరంగా మంచి హబ్ గా నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందడుగు వేస్తున్నారన్నారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఈ ప్రాంత ప్రజలకు ఆవులు, గొర్రెలు బర్రెలు ఉదయం వేళలో అడవిలో వాటి ఆహారం కోసం తిరుగు కానీ రాత్రి వేళలో ఎట్టి పరిస్థితుల్లో మీ చుట్టుపక్కల పొలాలలో ఉంచాలని తెలిపారు. లేనియెడల అటవీశాఖ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారని తెలిపారు. మద్దిమడుగు, మారేడు, లో రెండు నెలల్లో మొబైల్ సిగ్నల్ అందే విధంగా నూతనంగా టవర్లను ఏర్పాటు చేస్తామన్నారు.

### నూతనంగా ఎన్నుకున్న పాలక మండల సభ్యులు 13మంది వీరే..

మారెళ్ళ బసిరెడ్డి, ఆగేపల్లి ప్రణీత, ఎడ్మా అలరాజు, గేంట్టల సుబ్బదాసు, మండ్లి లింగయ్య, కొయ్యల వెంకటయ్య, రేనయ్య, రెడ్డెం వెంకటేశ్వర్ రెడ్డి, పుణ్యమూర్తి, వెంకటయ్య, ఉడతనూరి పెద్ద కోటమ్మ, పున్న రాములుతో పాటు చైర్మన్ దేశవత్ రాముల నాయక్ లు ఎన్నికయ్యారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సీత వైద్యం కిషోర్

(మొదటిపేజీ తరువాయి..)

టీచర్స్ అందరికి ఉద్దేశించి ఈరోజు సమాజంలోని అసమానతలు తొలగించుటకు తమ జీవితాలను త్యాగం చేసిన ఆది గురువులు సర్వేపల్లి రాధాకృష్ణ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులకు నివాళులు అర్పిస్తూ చంద్ర గుప్తుడి వెనుక చాణక్యుడు వివేకానందుడి వెనక రామకృష్ణ పరమ హంసలా ఉపాధ్యాయుల ప్రభావం తరగనిది చేరగనిది తిరుగులేనిది పిల్లలు తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు గుండెల్లో గుడి కట్టి పూజిస్తారు కానీ అలా చేయాలంటే ఆ గురువులు కూడా విద్యతో పాటు విజ్ఞత వినమ్రత మానవత్వాన్ని ధార్మికత్వను పెంచడంలో మీ వంతు కృషి పట్టుదల ఉంటే బాగుంటదని ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి జీవితం ఆదర్శనీయమన్నారు అలాంటి ఆదర్శనీయుడు కనుకనే సర్వేపల్లి రాధాకృష్ణను మన మంతా ఆధారిస్తున్నాం సమాజాన్ని గొప్పగా నిర్మించే శక్తి ఉపాధ్యాయులకు ఉందని ఉపాధ్యాయుల సేవలు వెలకట్ట లేనివని టీచర్ల విలువ సమాజంలో టీచర్ల పాత్రను ప్రజలకు తెలియజేసేందుకు టీచర్లు విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించేలా వారిలో అవగాహన కల్పించేందుకు గాను ప్రతి ఏటా అంతర్జాతీయంగా సెప్టెంబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహిస్తూ వస్తున్నారు అని కోత్లాపూర్ గురుకుల బిసి వెల్ఫర్ టీచర్లను అభినందిస్తూ నమస్కార వందనాలతో కృతజ్ఞతలతో ప్రతి ఒక్క టీచర్స్‌కు గౌరవిస్తూ అభినందనలు తెలుపుతూ శాలువాలతో సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న సీత వైద్యం కిషోర్ ఇట్టి కార్యక్రమంలో కిషోర్ అభినందిస్తూ గురుకుల స్కూల్ టీచర్స్ సిబ్బంది అందరూ కలసి కిషోర్ స్వాగతం చెబుతూ చప్పట్లతో శాలువాతో సత్కరించారు. ప్రిన్సిపల్ స్రవంతి, మహేశ్వరి, అన్నపూర్ణ, మున్యమ్మ మునేశ్వరి, స్వప్న, రమాదేవి, చైతన్య, హిమబిందు, విక్టోరియా రాణి, కావ్య, మహాలక్ష్మి, అంబిక, అనూష, అపర్ణ, దివ్య, స్వరూప రాణి, సుజాత, సుకందగట్ల వినోద్ రుమాండ్ల రాజు వైవి రమణ పాల్గొనడం జరిగినది.







# దళిత జర్నలిస్ట్ ఫోరం చైతన్య సభ కరపత్రిక ఆవిష్కరించిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

దళిత జర్నలిస్ట్ ఫారం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆద్వర్యంలో 27 సెప్టెంబర్ 2024న జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య మహాసభ హైదరాబాద్ నగరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఆఫీసు నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు డి వెంకటన్న, శాంతిరాజు, తాటికుంట తిరుమల్, ఎస్ తిరుమలేష్, మన్నపురం రాముడు, సురేష్, కిరణ్ కుమార్ నాయకులు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, పిడిఎస్యు రాజు, ధరూర్ రామన్న, ధర్మ నాయుడు, గోవిందు, భగీరథ వంశీ తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టులకు ఎదురు దెబ్బ

భద్రాది కొత్తగూడెం ఫోకస్ న్యూస్
ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 05

ఇంతకాలం ప్రశాంతంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ కాల్పుల మోతలతో హెూరెత్తింది. గురువారం తెల్లవారుజామున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాధపాలెం సమీపం లోని అడవులలో కూంబింగ్ నిర్వహిస్తున్న స్పెషల్ పార్టీ పోలీసులకు, మావోయిస్టులకు మధ్యన గంటలపాటు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పులలో మణుగూరు ఏరియాలో తిష్ట వేద్దాం అనుకున్న మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. పోలీస్ ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా ఇద్దరి గ్రేహౌండ్స్ పోలీసులకు గాయాలయ్యాయి. లచ్చన్న దళం తలంకు చెందిన మావోయిస్టులు మృతి చెందారు .కాగా రఘునాధపాలెం అడవులలో జామాయిల్ తోటను నరుకుతున్న ఒరిస్సా కూలీలతో మావోయిస్టులు అడవిలోకి ప్రవేశించారా అనే అనుమానం కలుగుతుంది. గాయాల పాలైన ఇద్దరు పోలీస్ సిబ్బందిని 108 ద్వారా మెరుగైన వైద్యం కొరకు ఆసుపత్రికి తరలించారు. అనేక సంవత్సరాల తర్వాత భద్రాద్రి ఏరియాలో బాగా వేద్దామనుకున్నా మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో అక్కడి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. మావోయిస్టుల వివరాలు ఇవే

1.కుంజ వీరయ్య (అలియాస్ లచ్చన్న), 2.తులసి, 3.శుక్రుడు, 4.వెల్లాం, 5.దుర్గేష్, 6.కత్రె. ఈ సంఘటనలో రెండు ఏకే 47, ఎస్ ఎల్ ఆర్ తో పాగల్ తో పాటు మ్యాగ్జిన్లు, బుల్లెట్, మావోయిస్టుల సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే జైలే గతి

**ఫోకస్ న్యూస్ సెప్టెంబర్:5**




హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడే వారిపై హైడ్రా చీఫ్ రంగనాథ్ సీరియస్ అయ్యారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరించి వసూళ్లకు పాల్పడితే జైలు జీవితం తప్పదంటూ వార్నింగ్ ఇచ్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేసిన బిల్డర్లను బెదిరింపులకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలంటూ రంగనాథ్ సూచించారు. అమీన్ పూర్‌లో వసూళ్లకు పాల్పడ్డ సామాజిక కార్యకర్త విప్లవ్ అరెస్ట్ అయ్యారు. .హైడ్రా విభాగాన్ని తప్పుదోవ పట్టించే విధంగా యత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయంటూ రంగనాథ్ హెచ్చరికలు జారీ చేశారు. హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్న ఏసీబీ డీజీ కూడా హెచ్చరించారు. హైడ్రా పేరుతో కొందరు ప్రైవేటు , ప్రభుత్వ అధికారులు పాత నోటీసులు ఇస్తున్నారన్నారు. ఫిర్యాదులను సాకుగా చూపి ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు తమ నోటీసుకి వచ్చిందన్నారు. డబ్బులు డిమాండ్ చేసిన హైడ్రా పేరును చూపిస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలన్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలన్నారు. అటువంటి ఇన్‌ఫార్మర్ల పేర్లు గోప్యంగా, సురక్షితంగా ఉంచబడతాయని ఏసీబీ డీజీ పేర్కొన్నారు.



# క్రైసర్ నగర్ లో టిప్పర్ లారీకి మంటలు

**ఫోకస్ న్యూస్ కుత్బుల్లాపూర్ సెప్టెంబర్:5**

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలో సూరారం పి.యస్ పరిధి క్రైసర్ నగర్ లో అగ్ని ప్రమాదానికి గురైన టిప్పర్. క్రైసర్ నగర్ వద్ద పైన ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి కాలిపోతున్న టిప్పర్ డ్రైవర్ కి స్వల్ప గాయాలతో బయటపడడు వెంటనే సూరారం పోలీస్ అగ్నిమాపక సిబ్బంది కి తెలుపగా హుటాహుట్న అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీస్కారాగా. సూరారం పి. యస్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరికి ఏం కాలేదు త్రుటిలో డ్రైవర్కి పెనుప్రమాదం తప్పింది డ్రైవర్ ను చికిత్స్ కోసం హాస్పిటల్ కి తరలింపగ. డ్రైవర్లు అందరూ దీని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్త ఉండాలి అని కొర్యరు.

# వరద బాధితులను ఆదుకోవాలి

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 05**





వరదల విధ్వంసంతో సర్వం కోల్పోయి సాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను ఆదుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి కోరారు. వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో విరా ళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని వ్యాపార సముదాయాల్లో విద్యార్థులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ..... అకాల వర్షాలతో లక్షల మంది అభాగ్యుల జీవితాలు తలకిందులయ్యాయని, జలవిలయంతో రోడ్డున పడ్డ



బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రకృతి కూల్చిన వారి ఆవాసాలను, మనం నిబ్బ రాన్ని తిరిగి నిలబెట్టడానికి ఈ సంక్షోభ సమ యంలో చేయి చేయి కలపాల్సిన అవసరం ఉంద ́న్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, నరసయ్య, అన్నపూర్ణ, రామ్ బ్రహ్మాచారి, అనిత, శివ, రామకృష్ణ, పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

**( నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి/ సెప్టెంబర్ 5 :**



పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం నాగ్సన్ పల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రామకిషన్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా కష్టపడి ఉన్నత స్థానాల్లో ఎదగాలని, అదే మాకు గురుదక్షిణ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులను విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే గ్రామ పెద్దలు పార్శ నర్సింలు గుప్తా,ఇంద్రసేన రెడ్డి,సిరాజుద్దీన్,వినోద్, శ్రీనివాస్,శ్యామ్ పంతులు, దుర్గేష్, రమేష్, ఉపాధ్యాయుల ను ఘనముగా సత్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్,ఉపాధ్యాయులు నజీరుద్దీన్,శ్రీనివాస్,అశోక్ కుమార్, నర్సింలు ,సిద్దేశ్వర్ ,రేఖ, ముజీబ్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర కీలకం


**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 05**



విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర ఎంతో కీలకమని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జాటోతు రమేష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... ఎవరైనా జీవితంలో స్థిరపడాలంటే.. ముగ్గురు కారణమవుతున్నారని, వారిలో మొదటి ఇద్దరు తల్లిదండ్రులు అయితే మూడోది గురువులు అని పేర్కొన్నారు. మన జీవితంలో అజ్ఞానపు చీకట్లను తొలగించి వెలుగుల వైపు నడిపించే వారే ఉపాధ్యాయులు అని కొనియాడారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది.. భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర కీలకమన్నారు. విద్యార్థుల బాగోగుల కోసమే ఉపాధ్యాయులు పనిచేస్తారని, ఉపాధ్యాయులపై విద్యార్థులకు భక్తిభావం ఉండాల న్నారు. ప్రస్తుత విద్యా విధానంలో ఆధునిక పోకడల వల్ల విద్యార్థుల్లో అభ్యసన ఆసక్తి తగ్గిందన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. అశోక్, డైరెక్టర్లు ఎం. సాగర్, బి. శ్రీను, అధ్యాపకులు రజిత, సంధ్య, సునిత పాల్గొన్నారు.

# మునిసిపల్ కమిషనర్‌ను సరెండర్ చేయండి





-అదనపు కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన కౌన్సిల్ సభ్యులు

-సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన ప్రతిపక్ష కౌన్సిలర్లు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మునిసిపల్ కమిషనర్ పూర్ణచందర్ పనితీరు ఏమాత్రం బాగోలేదని ఆయనను వెంటనే సరెండర్ చేయాలని కౌన్సిల్ సభ్యులు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం మునిసిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ 25 అంశాలతో కూడిన ఎజెండాను రూపొందించి సమావేశంలో ప్రవేశపెట్టారు. ప్రజా సమస్యలు గాలికి వదిలి అధికార పక్ష సభ్యులు దోచుకునే విధంగా రూపొందించిన ఎజెండాను తాము ఏ మాత్రం సహించమంటూ ప్రతిపక్ష కౌన్సిలర్లు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కంచె రవి, బండారు కృష్ణ, కాగితాల లక్ష్మీనారాయణ, నాగన్న యాదవ్, మరో ఇద్దరు కోఆప్షన్ సభ్యులు బహిష్కరించి బయటికి వెళ్లిపోయారు. దీంతో అధికారపక్ష సభ్యులు 25 అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేసి సమావేశాన్ని పూర్తి చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తీరును నిరసిస్తూ ఆయనను సరెండర్ చేయాలంటూ జిల్లా కలెక్టరేట్ కు వెళ్లి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కు ఫిర్యాదు ప్రతిని అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ కౌన్సిల్ సభ్యులు వెంకటేష్, చీర్ల సత్యం సాగర్, నక్క రాములు యాదవ్, జంపన్న యాదవ్, భాషా నాయక్, శరవంద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

## ఉపాధ్యాయులను సన్మానించిన నారాయణ పాఠశాల సిబ్బంది

ఫోకస్ న్యూస్, కొంపల్లి కంటోన్మెంట్ సెప్టెంబర్ 05:



నారాయణ సి.బి.ఎస్.ఈ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.జి.ఎం. గోపాల్ రెడ్డి, ఎ.జి.ఎం.పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ భార్గవి లు పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు, అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. యువత ను మంచి మార్గంలో నడిపించి, భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అని గుర్తు చేశారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్ర పోషించిన వారికి బహుమతులు అందజేశారు. తదనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ గంగాధర్, నేహా, ప్రేమ కుమారి, అంబిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# రైతులకు ఉచితంగా ఎరువులు విత్తనాలు అందజేయాలి

## -బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి. బాలకృష్ణ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రైతులకు ఉచితంగా ఎరువులు విత్తనాలు అందజేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి. బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాల ఆరంభంలో వర్షాలు సరిగా కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆ తర్వాత కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు అప్పుల పాలయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారీ వర్షాల వల్ల రైతులకు తీవ్రంగా నష్టం జరగడంతో ఎమ్మెల్యేలు ఎంపీలు నాలుగు నెలల వేతనాలను ప్రభుత్వానికి అందజేసి వ్యవసాయదారులకు ఉచిత విత్తనాలు ఉచిత ఎరువులు ఉచిత మందులు సరఫరా చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర రైతాంగం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానంగా పాడి పశువుల రైతులను ఆదుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా భారీ విపత్తు జరిగి రాష్ట్రం అతలాకుతలం అయిందని అందుకు స్వార్థ రాజకీయాలు మాని ప్రతి ఒక్కరు ప్రజలను ఆదుకోవాలని కోరారు.

# రుమాండ్ల నరేష్ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజులి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సదాశివపేట్ టౌన్)సెప్టెంబర్ :5



సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ మరియు యూట్యూబర్ రుమాండ్ల నరేష్ యొక్క జన్మదిన వేడుకలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఘనంగా, అట్టహాసంగా శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేహించి వేడుకలు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో తన మిత్రులు మనోజ్, అఖిల్, శరత్, అభినవ్, చెన్వీర్ మరియు పి. ఎం .ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ , తాలెల్మ రాము, ఫయాజ్, షకీల్, నర్సింలు గోల్డ్ స్మిత్ , బి. విష్ణు, నల్ల ఆనంద్ , సాయి కిరణ్ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్‌లు

పెద్దవంగర(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)సెప్టెంబర్ 05

మండలం ఎస్సైగా క్రాంతి కిరణ్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. గురువారం పెద్దవంగర మండల జర్నలిస్ట్ భద్రయ్య చారి, బాలాజీ, సైదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నూతన ఎస్సైని కలిసిన బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదుల సెప్టెంబర్ 05



ఈరోజు పెద్దవంగర మండల బీజేవైఎం శాఖ తరపున పెద్ద వంగర పోలీస్ స్టేషన్ కి కొత్తగా నియామకమై వచ్చిన ఎస్సై క్రాంతి కుమార్ గారికి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది దీనిలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్, భాస్కరా చారి , కొయ్యడీ ముఖేష్ ,అన్వేష్ యాకన్న ,రవీందర్ ,బైన కిరణ్ ,రాజు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్,మల్లాపూర్:



ఉప్పల్ మండలానికి చెందిన 443 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకం చెక్ లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, మరియు షాదిముబారక్, పథకం పేదింటి ఆడపడుచుల పెళ్ళిళ్ళకి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తులం బంగారం కూడా ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో సునీల్, కార్పొరేటర్లు శాంతి సాయి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, రజిత పరమేశ్వర్ రెడ్డి, కక్కిరేణి చేతన హరీష్ రావు , బండారు శ్రీవాణి వెంకట్ రావు మరియు లబ్దిదారులు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.